# వరంగల్ వాయిస్
Evening Daily


సంపుటి : 04 | సంచిక : 43
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
అక్టోబర్ 29, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## మనసంతా సేవే..!
### కుసుమ సత్యనారాయణ..

- వృత్తిని దైవంగా భావించే వ్యక్తి
- ప్రజా సమస్యల పరిష్కారంలో దిట్ట
- చెరగని చిరునవ్వు ఆయన సొంతం
- అందరి వాడిగా గుర్తింపు



7లో..




# నాయిని మా సంగతేంటి?

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గెలుపుకోసం పనిచేసిన వారంతా.. మా సంగతేంటి అంటున్నారు. గత పుష్కర కాలంగా ఆయనకు వెన్నంటి ఉండి ఎమ్మెల్యేగా విజయం సాధించడానికి ఇతోధికంగా కృషి చేసిన వారంతా పదవులకోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఇప్పటి వరకు నామినేటెడ్ పదవులు దక్కక పోవడంతో వారిలో తీవ్ర నైరాశ్యం నెలకొంది. పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్లు 'నాయిని' వెంట ఉంటూనే పదవులకోసం పైరవీలు చేస్తున్నారు. అయితే ఆయన మాత్రం నామినేటెడ్ పదవులకు ఇంకా ఎవ్వరినీ రికమండ్ చేయకపోవడంతో వారు నొచ్చుకుంటున్నారు. తాను మాత్రం సీఎం, మంత్రులద్వారా కావాల్సిన నిధులు తెచ్చి అభివృద్ధికి బాటలు వేస్తూ పేరుకోసం ప్రయత్నిస్తున్నాడని, పార్టీకోసం జెండాలు మోసిన మమ్మల్ని విస్మరించారని సీనియర్లు ఆవేదన పడుతున్నారు. నామినేటెడ్ పదవుల కోసం ముందడుగు పడకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏడాది పాలన సంబురాలకు ప్రభుత్వం సిద్ధపడుతున్న తరుణంలో ఆశావహుల నుంచి నిరసన సెగలు వ్యక్తమవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని హెచ్చరిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, హనుమకొండ

- ఏడాది కావస్తున్నా ఒక్క పదవీ దక్కలే
- ఆశల పల్లకీలో పశ్చిమ నేతలు
- పోటీ పడుతున్న సీనియర్లు
- ముందడుగు పడకపోవడంతో అసంతృప్తి
- ఇదే కొనసాగితే వ్యతిరేకత తప్పదంటున్న కార్యకర్తలు



వివరాలు2లో..



8లో..

## దొంగగా మార్చిన బెట్టింగ్ యాప్ లు

- పోలీసుల అదుపులో నిందితుడు
- రూ.28.50లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిశోర్ ఝా



8లో..

## కాకతీయ డిగ్రీ కళాశాలలో మాస్ కాపీయింగ్..



8లో..

## 6నుంచి సమగ్ర కుటుంబ సర్వే

- కలెక్టర్లు అవసరమైన ఏర్పాట్లు చేయాలి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## ప్రత్యేక కమిషనర్ గా బాధ్యతలు స్వీకరణ

తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా ఎస్.హరీష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఎం.హనుమంతరావ్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఎస్.హరీశ్ ను స్పెషల్ కమిషనర్ గా ప్రభుత్వం నియమించింది.



ఇదివరకు ఈయన రెవెన్యూ జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. తాజాగా ప్రభుత్వం 13 మంది ఐఏఎస్ లను బదిలీ చేసింది. ఈ క్రమంలో ఎస్.హరీశ ను ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ గా బదిలీ చేసింది. అదనంగా రెవెన్యూ శాఖ జాయింట్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా హరీశ్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- వరంగల్ వాయిస్, హైదరాబాద్

# 'నాయిని' మా సంగతేంటి..?



- ఏడాది కావస్తున్నా ఒక్క పదవీ దక్కలే
- ఆశల పల్లకీలో పశ్చిమ నేతలు
- పోటీ పడుతున్న సీనియర్లు
- ముందడుగు పడకపోవడంతో అసంతృప్తి
- ఇదే కొనసాగితే వ్యతిరేకత తప్పదంటున్న కార్యకర్తలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హస్తం పార్టీలో పదవుల పందేరానికి తెరలేచింది. దశాబ్దకాలం పాటు అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీతో అలుపెరుగని పోరు చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు విజయం సాధించారు. అదే విధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోను హనుమకొండ, వరంగల్ రెండు జిల్లాలకు అధ్యక్షుడిగా వ్యవహరించిన నాయిని రాజేందర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గద్దె నెక్కించేందుకు వారు ఎనలేని కృషి చేశారు. నిత్యం 'నాయిని' వెంటే ఉంటూ ఆయన విజయానికి బాటలు వేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవులపై సీనియర్ నేతలు ఆశలు పెట్టుకున్నారు.

**అక్రమాలకు దూరం..**

గత ఎమ్మెల్యేతోపాటు వారి అనుచరగణం చేసిన భూ దందాలు, అవినీతి అక్రమాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయినందునే ఆయన ఓటమి పాలయ్యారని గ్రహించిన 'నాయిని' అటువంటి వాటికి దూరంగా ఉంటున్నారు. అదే విధంగా ప్రధాన అనుచరులు సైతం వాటిలో వేలు పెట్టకుండా చూస్తున్నారు. దీంతో 'చేతి' ఖర్చులు ఎల్లడంలేదని ఆయన అనుచరగణం భావిస్తోంది. దీంతో పార్టీ క్యాడర్ ఎమ్మెల్యేపై గుర్రుగా ఉన్నారు. రాష్ట్రంలో రావులు పోయి రెడ్లు వచ్చారు. ప్రస్తుతం రెడ్ల రాజ్యం నడుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎలాంటి పదవులు దక్కకపోవడంతో వారు తీవ్ర నైశార్యంలో ఉన్నారు.

**బాహటంగానే అసంతృప్తి..**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నీతామై వ్యవహరించిన వారికి ప్రాధాన్యం లేకపోవడంతో బాహటంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముందు వచ్చిన చెవుల కన్నా వెనుక వచ్చిన కొమ్ములే గొప్ప అన్నట్లుగా ఇతర పార్టీల నుంచి అవకాశవాద రాజకీయాల కోసం వచ్చిన వారితో కాంగ్రెస్‌లో ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం పట్టించుకోకుండా ఆర్థిక, సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారిన వ్యక్తుల పాత్రనే ఇప్పుడు కీలకంగా మారడంతో.. పాత తరం నాయకులంతా నిట్టూరుస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ అవసరాల రీత్యా కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారే పెత్తనం చేస్తుండడంపై జెండాలు మోసిన సామాన్య కార్యకర్తలు మండిపడుతున్నారు.

**రెడ్ల రాజ్యం..**

వడ్డించేవాడు మనవాడైతే..ఏ మూలకు కూర్చున్నా ముఖ్యమైన పదార్థాలన్నీ వారికి అందుతాయి. రాష్ట్రంలో ఇప్పుడిదే జరుగుతోంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాకా మంత్రి పదవులు మొదలు కొర్పొరేషన్ పదవుల దాకా.. సీఎంఓ నుంచి శాఖాధిపతులవరకు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ రెడ్డి వర్గానికి చెందిన వారికే పదవులను కట్టబెడుతున్నారు. మొదటి విడత 37 మందికి నామినేటెడ్ పదవులు అభించగా అందులో 12 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. 50శాతానికిపైగా ఉన్న బీసీలకు ఒకటి, రెండు పదవులు ఇచ్చి మిగతావన్నీ వారి సామాజిక వర్గానికి చెందిన వారికే ఇచ్చుకోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.



**తలపట్టుకుంటున్న ఎమ్మెల్యే..**


నాయినికి నమ్మకంగా ఉన్న వారికి సైతం 'నామినేటెడ్'అందలేదు. పదవులను ఆశించిన ప్రముఖులకు నిరాశే మిగిలింది. అసలు ప్రతిపాదనలే పంపకపోవడంతో ఒక్కరికి కూడా పదవి దక్కలేదు. దీంతో మొదటి నుంచి పార్టీకోసం పనిచేసిన వారిలో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. ఇదే నాయినికి తలనొప్పిగా మారింది. ఎవరికి పదవి ఇప్పిస్తే ఇతరులతో ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందోనన్న ఆందోళన నెలకొంది. అయితే నామినేటెడ్ పోస్టుల నుంచి బయటపడేదెలా అంటూ నాయిని తలపట్టుకుంటున్నారు.

# కాలుష్యం నుంచి కాపాడాలి

- కాలనీనీ తరలించి సౌకర్యాలు కల్పించాలి
- సింగరేణి యాజమాన్యానికి స్థానికుల విజ్ఞప్తి

**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని ధర్మరావుపేట రెవెన్యూ గ్రామ శివారులోని కేటీకే ఓసీ–3 ఉపరితల గని చుట్టూ సుమారు పది గ్రామాలకు పైగా ఉన్నాయి. వీటినుంచి వచ్చే కాలుష్యంతో ఆయా ప్రజలు తీవ్ర ఇబ్బందుకు గురవుతున్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. కొండపల్లి, నగరంపల్లి, అప్పయ్య పల్లి, సీతారాంపురం, కొండాపురం, గుర్రంపేట, ధర్మ రావు పేట, పరుశురాం పల్లి, రవి నగర్, జంగుపల్లి, పెద్దాపురం, వెంకటేశ్వర్ల పల్లి, ఎల్లారెడ్డిపల్లి తదితర గ్రామాల ప్రజలు ఓసీ–3 గనులతో సమస్యలకు గురవుతున్నామంటున్నారు. రోజు నిర్వహిస్తున్న బ్లాస్టింగులతో పెద్ద ఎత్తున దుమ్ము లేమడంతో సుమారు 300 మీటర్ల దూరంలో ఉన్న కొండంపల్లి గ్రామం కనిపించని పరిస్థితి నెలకొందంటున్నారు. గ్రామస్తులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. ఊపిరితులు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చి ఆసుపత్రులకు లక్షల్లో ఖర్చు చేయాల్సి వస్తోందంటున్నారు. ఇది ఇలా ఉంటే అనేక గృహాలు బ్లాస్టింగ్ ఎఫెక్ట్ తో పునాదులు కదలి గోడలు పగిలి ఎప్పుడు కూలి పోతాయో తెలియని భయాందోళనకు గురవుతున్నారు. అయితే ఆర్ అండ్ ఆర్ పథకంలో నష్ట పరిహారాలు చెల్లించి కొండపల్లిని వేరే ప్రాంతానికి తరలించే కార్యక్రమానికి ముందడుగు పడడం లేదు. దీంతో గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు బెనిఫిట్స్ అందించడంలో రెండేళ్లుగా సింగరేణి యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ మండిపడుతున్నారు. తమకు పరిహారం వెంటనే ఇవ్వడంతో పాటు సురక్షిత ప్రాంతానికి తమ గ్రామాన్ని తరలించి అన్ని సౌకర్యాలతో పునరావాసం కల్పించాలని కొండపల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా సింగరేణి ఉద్యోగుల మాదిరిగా తమకు హెల్త్





కార్డులు ఇచ్చి కార్పొరేట్ ఆసుపత్రుల్లో యాజమాన్యం ఖర్చులతో వైద్య చికిత్సలు చేయించాలంటున్నారు. ఇదిలా ఉండగా 5, 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న గణపురం చిల్పూర్, బసవరాజు పల్లి తదితర గ్రామాలకు సైతం ఓసీ–3 బ్లాస్టింగ్ ఎఫెక్ట్ పడుతోందంటున్నారు. బాంబుల పేలుళ్లతో ఇంటిపైనున్న రేకులు లేచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సింగరేణి యాజమాన్యం గ్రామాలకు బ్లాస్టింగ్ ఎఫెక్ట్ పడకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కార్మికులకు నష్టం చేస్తున్న పాలకులు

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క రాజా గౌడ్
- సోషల్ మీడియా ఇంచార్జిగా రామ రాజేష్ ఖన్నా




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నప్పటికీ కార్మికుల పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క రాజా గౌడ్ ఆరోపించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని బాలసముద్రం ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి అధ్యక్షతన మంగళవారం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కౌన్సిల్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క రాజా గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి పాలకులు పాటుపడడంలేదని ఆరోపించారు. కార్మికుల పక్షాన పనిచేసేందుకు ఏఐటీయూసీ ఆవిర్భావించి 105 సంవత్సరాలు గడిచిందని గుర్తు చేశారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ అన్యాయం చేస్తున్నారని, సంస్కరణ పేరుతో కార్పొరేట్ కు అనుకూలంగా విధానాలు రూపొందిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ ప్రైవేటుకరణను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఉద్యోగులు, కార్మికులకు వ్యతిరేకంగా విధానాలు అమలు చేస్తున్నారన్నారు. 1920లో అక్టోబర్ 31న మొట్టమొదటి కార్మిక సంఘంగా దేశంలో స్థాపించబడిన నాటి నుంచి కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాల చేస్తోందన్నారు. దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా ఏఐటీయూసీ కొనసాగుతుందన్నారు. సోషల్ మీడియా హనుమకొండ జిల్లా ఏఐటీయూసీ ఇంచార్జిగా రామ రాజేష్ ఖన్నాను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి బత్తిని సదానందం, సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, ఆటో యూనియన్ నాయకులు దుర్గాప్రసాద్, వ్యవసాయ నాయకులు లంక దాసరి అశోక్, హనుమకొండ జిల్లా భవన నిర్మాణ రంగ నాయకులు గుంటి రాజేందర్, కుమార్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

## వామ్మో దుర్వాసన..



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** మండలంలోని భూర్నపల్లి గ్రామంలో గల ఫౌల్ట్రీ యూనిట్ నుంచి అధికంగా దుర్వాసన వస్తోంది. ఈ దుర్వాసనతో భూర్న పల్లి గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఫౌల్ట్రీ యూనిట్ గ్రామానికి దగ్గరలో మెయిన్ రోడ్డుని అనుకోని ఉండటంతో ప్రజలు అందరూ కూడా ఈ ఫౌల్ట్రీ యూనిట్ పక్కన అనుకోని ఉన్న మెయిన్ రోడ్డు నుండే ప్రయాణం చేస్తున్న క్రమంలో అధికంగా దుర్వాసన వస్తూ ఇబ్బందుకుల గురిచేస్తోంది. దీంతో పాటు పంట పొలాల్లో పని చేసే కూలీలు ఈ దుర్వాసన భరించలేక పోతున్నారు. ఈ యూనిట్ ఆవరణలో ఉన్న వ్యవసాయ రైతులకు వ్యవసాయ పనులు చేయడానికి వ్యవసాయ కూలీలు కూడా ఎవరు ముందుకు రావడం లేదు. దీంతో రైతన్నలు భారీగా నష్టపోతున్నారు. ఫౌల్ట్రీ యూనిట్ నుంచి వ్యాపించే దుర్వాసనతో దీని సమీపంలో నివసించే ప్రజలకు అనేక శ్వాస కోశ సంబంధింత వ్యాధులు వచ్చి అనారోగ్యపాలు అయ్యే అవకాశం ఉంది. సంబంధింత అధికారులు ఈ ఫౌల్ట్రీ యూనిట్ మీద చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఐనవోలు మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన గబ్బెట మొండయ్య (70) ఇటీవల అనారోగ్యంతో మరణించగా కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ లు గబ్బెట రాజయ్య, గండి రమేష్, సిలువేరు కుమార స్వామి, హరిబాబు, కరిమిళ్ల సంపత్ రావు, గోపి, ఎల్లయ్య, రాజు, చేరాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మ బ్రాహ్మణ సంఘ సభ్యులకు సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దీపావళి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో హనుమకొండ జిల్లా పద్మ బ్రాహ్మణ సంఘం నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా గౌరవ సంఘ అధ్యక్షుడు బింగి రమేష్ ఆచార్యులు, అధ్యక్షులు మలిపెద్ది కృష్ణశాస్త్రి, ఉపాధ్యక్షులు మార్త రాజ్ కుమార్ శాస్త్రి, సహకార కార్యదర్శి రంగు యాదగిరి, చిందం కరుణాకర్, కోశాధికారి మార్త వేణుగోపాల్ ఘనంగా సన్మానించారు. పౌరోహిత్యమనేది ఒకే జాతి సంబంధించింది కాకుండా మార్కండేయ వంశానికి చెందిన వివిధ రకాల గోత్రాల వారు ఇతరులకు దీటుగా పౌరోహిత్యం చేస్తూ పంచాంగాలు స్వయంగా రాస్తూ, జాతకాలు రాస్తూ ఇతరత్ర కార్యక్రమంలో సమాజంకు సేవ చేస్తున్నారు. మార్కండేయుడు తన మరణాన్ని జయించిన వాడు. అంతటి మార్కండేయ వంశస్థులు దినదినాభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన విజయ్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి మూసి పునర్జీవంపై అధ్యయనం చేయడానికి సౌత్ కొరియా సీఎంలోని హానునదిని, ఇతర ప్రాంతాలను పరిశీలించి దిగ్విజయంగా టూర్ పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ముత్యాల విజయ్ మంగళవారం ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్స్ సేవలు

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్‌లో వెంటిలేటర్‌తో కూడిన నూతన బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్సు సేవలను మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ వారు అత్యాధునిక సాంకేతికతో బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్స్ సేవలు అందించడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) అనేది మనిషిని తెలియకుండానే కుంగదీసే ప్రమాదకరమైన వ్యాధి అని అప్పటి వరకు ఆరోగ్యంగా కనిపించే వ్యక్తిని అకస్మాత్తుగా వికలాంగ మార్చటమే కాక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. మహిళలతో పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని మద్యం తాగడం, పొగతాగడం వంటి చెడు అలవాట్లు, దీర్ఘకాలిక వ్యాధులు, మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి సమస్యల వల్ల పక్షవాతం వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి, వయసు పెరిగే కొద్దీ తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగహన రావడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ వరంగల్ నగరంలోనే మొట్ట మొదటి సరిగా మెడికవర్ హాస్పిటల్‌లో వెంటిలేటర్‌తో కూడిన నూతన బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్సుల సేవలను ప్రారంభించడం జరిగిందన్నారు. హార్ట్ స్ట్రోక్ మాదిరిగానే బ్రెయిన్ స్ట్రోక్ కూడా ఒక భాగమేనని మద్యం తాగడం, పొగతాగడం, మత్తు పదార్థాలు వంటి చెడు అలవాట్లు తీసుకున్నపుడు బ్రెయిన్ స్ట్రోక్ రావడం జరుగుతుందని రక్తానాలాలు మూసుకొని పోవడం బ్లడ్ సరఫరా కాకుండా ప్లాట్ అయినప్పుడు పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు బ్లడ్ గడ్డ కట్టిన్నపుడు కరిగించడానికి నాలుగున్నర గంటల లోపల ఇంజక్షన్ వేస్తే కరిగిపోతుందని లేకుంటే స్టంట్ వేయాల్సి వస్తుందని వైద్యులు తెలిపారు. కాబట్టి, అత్యవసర సమయాలలో ఈ బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్సులు ఉపయోగ పడుతాయని బ్రెయిన్ స్ట్రోక్ ఐసీయూ అంబులెన్సులు ఉపయోగం గురించి చుట్టూ ప్రక్కల ఉన్న పట్టణాలలో, గ్రామాలలో అవగాహన కల్పించడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, ఎన్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, మెడికవర్ వైద్యులు డా.ఓం ప్రకాష్, డా.సంజయ్, డా.తెలుగు రామకృష్ణ, డా. ప్రియాంక, డా.ప్రదీప్, డా.లక్ష్మి దీపక్, డా.నవీశ్వర్, డా.నమ్రతా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు, ఆయుష్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ఆయుష్ డైరెక్టర్ క్రిస్టినా జడ్ చోగ్తూ, ఆయుష్ ఆర్ డీడీ ప్రమీలా దేవి ఆదేశాల మేరకు యాకుబ్ పుర ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ లోఆయుర్వేద వైద్య శిబిరం, యోగాపై అవగాహన కార్యక్రమం డాక్టర్ మైదం రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద మందుల ప్రాముఖ్యత, ఆయుర్వేద వైద్య శాస్త్రం కోసం ధన్వంతరి చేసిన సేవలు, రోజు వారి నిత్య జీవితంలో ఆయుర్వేద వైద్యం, మందుల గురించి, యోగా ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆయుష్ ఇంచార్జి వైద్యులు డాక్టర్ మైదం రాజు, లక్ష్మి పురం వైద్యాధికారి డాక్టర్.సహజ, రామచంద్రపురం వైద్యాధికారి డాక్టర్.రాజేందర్, స్కూల్ ప్రిన్సిపాల్ రామ్మోహన్, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఫార్మసిస్ట్ సంజయ్, యోగా ఇన్ స్ట్రక్టర్ కమలాకర్, సమ్మక్క ఏఎన్ఎం, పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. యోగా ప్రాముఖ్యత, విద్యార్థులతో యోగ ఆసనాలు వేయించి యోగ, ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించి, ఉచితంగా ఆయుర్వేద మందుల పంపిణీ చేశారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహానికి ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని ఇండస్ట్రియల్ ప్రాంతం ములుగు రోడ్డు వద్ద తవ్వకాల్లో వెలిసిన పెద్దమ్మతల్లి విగ్రహానికి మంగళవారం ముదిరాజ్ మహా సభ నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, పులి రజినీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ నగరంలో పెద్దమ్మ తల్లి విగ్రహం వెలవడం సంతోషదాయకమన్నారు. ముదిరాజుల కుల దైవం దర్శనం ఇవ్వడం యావత్ తెలంగాణ ముదిరాజ్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిలో వెలిసిన అమ్మవారికి ఆ ప్రాంతంలోనే గుడి నిర్మించాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ ప్రాంతంలోనే పెద్ద గుడి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా దాదాపు 1000 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో గుడి ఉండేదని, ఆనాటి పూర్వీకులు చెబుతూ ఉండేవారని, పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో ఆనాడే పెద్దమ్మ తల్లికి శ్రావణ మాసంలో పూజలు నిర్వహించే వారని, ఈ ప్రాంతంలో గుడి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు చోపరి సోమయ్య, కోరబోయిన రవి, భయ్యా శోభన్, పులి మధుసూదన్, రాజేష్, వేణు, ప్రభాకర్ పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డా. మోహనకృష్ణ భార్గవ



**వరంగల్ వాయిస్, జనగామ :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఐదు జిల్లాల కార్యవర్గ ముఖ్య పదాధికారులతో నందాల చందర్ బాబు అధ్యక్షతన వరంగల్ విభాగ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీహెచ్ పీ రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జనపల్లి నరసింహమూర్తి ముఖ్య అతిథిగా, భజరంగ్ దల్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు అతిథిగా పాల్గొనగా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, సామాజిక కవి, రచయిత డాక్టర్ ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవని జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ విశ్వశాంతి, ధర్మ పరిరక్షణ, హిందూ జాగృతి, ఆధ్యాత్మిక ధార్మిక చైతన్యం, ఏకతా సత్సంగం, సేవా సంస్కరణ వంటి అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించే ప్రపంచస్థాయి సంస్థ విశ్వహిందూ పరిషత్ కుటుంబంలోకి మోహనకృష్ణకు కాషాయ కండువా కప్పి స్వాగతం పలికారు. మోహనకృష్ణ తనదైన రచనలు, ఆధ్యాత్మిక చైతన్య కార్యక్రమాలు, పటిష్ఠమైన సంఘ నిర్మాణ శైలి, వ్యక్తి నిర్మాణం, వ్యవస్థలో చైతన్యం తీసుకురాగల సామర్థ్యం, అనేక రంగాలలో నిష్ణాతులైన తీరు ఈ పదవికి సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం కలిగించిందని, ఉన్నత విద్యావంతులైనవారు సమాజంలో ఆధ్యాత్మిక, ధార్మిక చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయవలసింది కోరుతూ అభినందించారు. నందాల చందర్ బాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ విస్తృత కార్యక్రమాలు, గ్రామ స్థాయి వరకు కమిటీ నిర్మాణం చేపట్టవలసిందిగా బాధ్యతలు అప్పగించారు. తనపై విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్పగించిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర, క్షేత్ర, విభాగ్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ సమర్థవంతంగా తన బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, భూపాలపల్లి అధ్యక్షుడు దేవరావ్, ఇతర జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పదాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేకమంది ప్రముఖులు, వివిధ విభాగాల కార్యకర్తలు మోహనకృష్ణకు అభినందనలు తెలిపారు.

# బీసీలు హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సు హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రిటైర్డ్ ఐఏఎస్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి.చిరంజీవులు, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, బీసీ రాష్ట్ర నాయకులు యన్. బాల మల్లేష్, కోలా జనార్ధన్ తదితర ప్రముఖులు ప్రసంగించారు. జనగణనలో కుల గణన, చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా, సామాజిక న్యాయం సాధించుకునేందుకు బీసీ లందరూ చైతన్యంతో సంఘటితమై రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలన్నారు. తరతరాలుగా జరుగుతున్న అన్యాయాలకు అవమానాలకు చరమ గీతం పాడేందుకు పోరాటాలే శరణ్యమన్నారు. ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను కాలయాపన చేయకుండా యుద్ధ ప్రాతిపదికన అమలు జరుపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వక్తలు డిమాండ్ చేశారు.

### రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకట్రాములు తిరిగి ఎన్నిక..

సదస్సు సందర్భంగా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీకి అధ్యక్షుడిగా వరంగల్ కొత్తవాడకు చెందిన తాటి పాముల వెంకట్రాములు తిరిగి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. ఎన్నుకున్న నాయకులకు, ప్రతినిధులందరికీ వెంకట్రాములు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ ఉద్యమాన్ని బలోపేతంగా నిర్మించేందుకు విస్తరింపజేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను గ్రామీణ స్థాయిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆచరణలో అమలు చేస్తున్నారు. పేద ప్రజలకు ఏ ఆపదొచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటూ..వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ..కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతను పెంచుతున్నారు. ఈ క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల గౌరవాధ్యక్షుడు పడిదల ప్రకాష్ రావు, జిల్లా నాయకులు మల్సాని రాజేశ్వర్ రావు, ఏలేటి శివారెడ్డి, మోరే జయపాల్ రెడ్డి, బండారి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, నాయకులు చెక్క నరోత్తం, వడ్లకొండ అశోక్, బండారి కొంరయ్యలు మండల కేంద్రానికి చెందిన బత్తిని శంకరయ్య గౌడ్, తోడేటి ప్రమీలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఈ కృషిని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## క్యూబాపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధాన్ని ఎండగట్టాలని క్యూబాకు అండగా నిలుద్దామని వరంగల్ బీటు బజార్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు ప్లకార్డ్స్ పట్టుకొని సంఘీభావంగా ప్రదర్శన వరంగల్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్యూబాపై అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్బంధాన్ని, ఆంక్షలను విధిస్తూ ఆర్థిక–వాణిజ్యాన్ని దెబ్బతెస్తున్నది. దీంతో క్యూబా ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన నిర్బందాన్ని – ఆక్షలను ఎత్తివెయ్యాలని సంఘీభావంగా పోరాటాలు కూడా జరుగుతున్న విషయం మీకు తెలుసన్నారు. 2024 అక్టోబర్ 28, 29 తేదీలలో ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆక్షలను ఎత్తి వేయాలని ఐక్యరాజ్య సమితిలో తీర్మానం చేయాలని డిమాండు చేస్తూ వరంగల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్, ఎం.ఉపేందర్, అప్పాజీ వాణి, మీర్ షాజియా, మాదాసు దివ్య, ఎండీ ఇస్మాయిల్, ఎండీ జుబేదా, సూరయ్య, జంగా రాఘవరెడ్డి, యాకూబ్ పాషా, ఇదగాని లక్ష్మి, ఎండీ జహీదా, సదానందం, మురళి, మద్దూరు విజయ, మల్లేశం, రాజ్ కుమార్, ఎస్కే మహబూబ్ పాల్గొన్నారు.

## బ్యాంక్ అధికారుల తీరుతో కస్టమర్లకు ఇబ్బందులు

**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** మండల కేంద్రానికి చెందిన ఎస్ బీఐ బ్యాంక్ అధికారులు ఇష్టారీతిలో వ్యవహరిస్తూ.. కస్టమర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఎస్ బీఐ అధికారులు కస్టమర్లను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలియ వచ్చింది. మొగుళ్లపల్లి సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, ముల్కలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి గ్రామంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులకు ప్రభుత్వం నిధులను విడుదల చేసి చెక్కులను అందించగా.. అట్టి చెక్కులకు బ్యాంకులో వేసి డబ్బులను తీసుకోవడానికి వెళ్లగా బ్యాంకు మేనేజర్ చదువు అన్నారెడ్డికి చెక్కు డబ్బులను తీసుకోవడానికి బ్యాంకు క్యాషియర్ దగ్గరకు వెళ్లి తీసుకోవాల్సిందిగా సూచించారు. కానీ క్యాషియర్ మాత్రం తన ఇష్టారీతిలో వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురిచేశాడని ముల్కలపల్లి తాజా మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి బాధతో బయటకు వచ్చిన తీరు ప్రజలను విస్మయానికి గురిచేసింది. కష్టనష్టాలనోర్చుకొని ఎన్నో అభివృద్ధి పనులు చేసి అప్పుల పాలైన తమకు బ్యాంక్ అధికారులు సహకరించ పోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. బ్యాంకు అధికారులు ఉన్నది ప్రజల కోసమా..? లేకుంటే వారి ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికా..? అని మండలంలోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత బ్యాంక్ అధికారులపై ఉన్నతాధికారులు స్పందించి మొగుళ్లపల్లి మండల బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పుట్ట కుమార్‌కు కృత్రిమ కాలు



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండలంలోని నారాయణపురంకు చెందిన పుట్ట కుమార్ (55) ప్రమాదవశాత్తూ తన ఎడమ కాలును కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో అతడిని చేరదీసి మోడ్రన్ అవేర్నెస్ సొసైటీ సంస్థ అధ్యక్షురాలు ఓరుగంటి లైలా హైదరాబాద్ నగరంలోని భారత్ వికాస్ పరిషత్ సంస్థ నుంచి కృత్రిమ కాలును అందించటం జరిగింది. ఈ విషయంలో ఎవరైనా అర్హులు ఉంటే ఈ మా సంస్థ అధ్యక్షురాలు ఓరుగంటి లైలాను 9848676210 ( ఓన్లీ వాట్స్ అప్ లో) గానీ, డాక్టర్. కీర్తి సతీష్ కుమార్ 9440120701 మొబైల్ నెంబర్ లో సంప్రదించవచ్చు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## డాక్టర్ మామిడాల ఇస్తారికి పేటెంట్

### కేయూ వీసీ, రిజిస్ట్రార్ల అభినందనలు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా. మామిడాల ఇస్తారికి భారత ప్రభుత్వం, పేటెంట్ కార్యాలయం "ప్రతి అనులేఖనాన్ని నిరోధించడంలో ఎక్లిప్టా ఆల్బా మొక్కల పాత్ర"పై పేటెంట్ ను జారీ చేసింది. డా.ఇస్తారి పర్యవేక్షణలో గతంలో డా.వెంకన్న లూనావత్ పీహెచ్ డీ పూర్తి చేశారు. పీహెచ్ డీ పరిశోధనలో భాగంగా గావించిన ఫలితాలను అక్టోబర్ 16, 2022లో డా.ఇస్తారి పేటెంట్ హక్కుల కోసం భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి దరఖాస్తు చేశారు. 2023లో అప్లికేషన్ లో పొందుపరిచిన వివరాలను పరిశీలించిన అనంతరం మంగళవారం భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం నుంచి ఈ పరిశోధనపై పేటెంట్ హక్కును పొందేందుకు అనుమతి ఇస్తున్నట్లు ఈ మెయిల్ వచ్చింది. ఈ పేటెంట్ హక్కు 20 సంవత్సరాల వరకు ఉంటుందని పేటెంట్ అవార్డ్ సర్టిఫికేట్ మీద కూడా పొందుపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ మామిడాల ఇస్తారిని కేయూ వీసీ ప్రో. ప్రతాప్ రెడ్డి తన చాంబర్ లో పేటెంట్ సర్టిఫికేట్ అందచేస్తూ అభినందించారు. అకాడెమిక్ పరంగా పని చేసే వారికి ఎప్పుడూ యూనివర్సిటీ ప్రోత్సాహం ఇస్తుందని, ప్రతి ఒక్క ఫ్యాకల్టీ మంచి మంచి పరిశోధనలు చేయాలని వీసీ అన్నారు. డా.ఇస్తారి పర్యవేక్షణలో ఇప్పటి వరకు 12 మందికి పీహెచ్ డీ పూర్తి చేశారు. 120కి పైగా పరిశోధన పాత్రలను నేషనల్, ఇంటర్నేషనల్ జర్నల్ లో ప్రచురించారు. యూజీసీ, డీఎస్టీ, డీబీటీ, టీఎస్ కాస్ట్, ఐసీఎంఆర్ ల నుంచి ఇప్పటి వరకు 8 పరిశోధనా ప్రాజెక్టులను పూర్తి చేశారు. వివిధ అంశాలపై పీజీ, పీహెచ్డీ విద్యార్థుల కోసం 12 పుస్తకాలను రచించారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డితో సహా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వారిని అభినందించారు.

## వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని ఎల్బీ నగర్ లో నివసిస్తున్న మల కుమారి రాజు అక్క–బావ ఇద్దరు మరణించగా దాసరి సన్విక అమ్మాయి ఒంటరైంది. దీంతో స్పందించిన వ్యాక్ ఫౌండేషన్ తన చదువులకు గత సంవత్సరం నుంచి ఆర్థిక సాయం చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ మంగళవారం రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు ఏడువందల పై చిలుకు కుటుంబాలకు నెలకు పది కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి వారి కంటి చూపు కోసం ఆపరేషన్లు చేయించారు. అంతేకాకుండా తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, అపురూప రజనీష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతి పదవీ విరమణ అభినందన సభ



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** ధర్మసాగర్ మండల పరిషత్ బాలుర పాఠశాల భారతి పదవీ విరమణ అభినందన సభ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఆ పాఠశాల సహా ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ధర్మసాగర్ ప్రధానోపాధ్యాయుడు మురళి మాట్లాడుతూ ఏ ఉపాధ్యాయులైన వారి జీవితంలో పదవి విరమణ అనేది వయసుకే గాని మనసుకు కాదన్నారు. విద్య సేవలో మూడున్నర సంవత్సరాల పాటు దశాబ్దాల పాటు విద్య సేవలో విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అభినందించారు. విశిష్ట అతిథి ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ 35 సంవత్సరాల పాటు భారతీ మేడం విద్య సేవలో నిమగ్నమై వందలాదిగా విద్యార్థులను తీర్చిదిద్దడమే కాక వారి పుత్రికలను ఉన్నత ఉద్యోగులుగా ఇంజినీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దడం వారి క్రమశిక్షణ జీవితానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో శివసింగ్, రామచంద్రా రెడ్డి, మల్లారెడ్డి అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, శిరీషలు సమన్వయం చేశారు. భారతి మేడం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, వివిధ పాఠశాలలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారంలో పోలీసుల ఓపెన్ హౌస్



**వరంగల్ వాయిస్, కాటారం:** పోలీసుల విధులు, బాధ్యతలతో పాటు వాటి పట్ల అవగాహన కల్పించడానికి ఓపెన్ హౌస్ నిర్వహించినట్లు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కాటారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ లో గారెపల్లిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఓపెన్ హౌస్ లో ఆయుధాల పనితీరును డీఎస్పీ స్వయంగా వివరించారు. అలాగే పోలీసులు చేపట్టిన షీ టీమ్స్, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు ఇతరత్రా వివరాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాటారం సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున రావు, సబ్ ఇన్ స్పెక్టర్ అభినవ్ పాల్గొన్నారు

# పోలీస్ అమర వీరుల యాదిలో..



**వరంగల్ వాయిస్, రేగొండ :** పోలీస్ అమరవీరుల యాదిలో భాగంగా రేగొండ పోలీస్ స్టేషన్ లో భూపాలపల్లి జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్.సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్ కుమార్ హాజరై చిన్నారులకు ఆయుధాలపై పలు విషయాలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ విధులు, బాధ్యతలు, డయల్ 100 తదితర అంశాలను వివరించారు. ఆయుధాలు ఏకే 47, గన్, మెటల్ డిటెక్టర్ ఎలా వాడుతారో తెలిపారు. మత్తు పదార్థాల జోలికి పోకుండా ఉండాలని వాటి వల్ల జరిగే నష్టం గురించి వివరించారు. విద్యార్థులకు ఆయుధాలు, పోలీసు చట్టాలు, సీసీ కెమెరాల వల్ల ఉపయోగాలు, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల గురించి ఎస్సై సందీప్ కుమార్ వివరించారు. ఓపెన్ హౌజ్ లో ప్రదర్శనకు ఉంచిన ఆయుధాలు, వివిధ పరికరాలను విద్యార్థులు చూసి ఆశ్చర్యంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొయ్యూరు పోలిస్ స్టేషన్‌లో..



**వరంగల్ వాయిస్, మల్హర్ :** పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసు స్టేషన్ లో వాడే ఆయుధాలు, డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ మిషన్, రిసెప్షన్ లో ఫిర్యాదుల స్వీకరణ ,ఇతర సర్వీస్ లపై అవగాహన కల్పించారు. కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, పోలీసు స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం మహాదేవపూర్ సబ్ ఇన్ స్పెక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. సర్కిల్ ఇన్ స్పెక్టర్ రామచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పోలీసుల త్యాగాలు మరువలేనివన్నారు. విద్యార్థులు చెడు పోకడలకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నతంగా ఎదగడానికి చదువు ఒక్కటే ఉపయోగ పడుతుందని విద్యార్థులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ సిబ్బంది పోలీస్ ఆయుధాలు, ఫిర్యాదు విధానం, చర్యలు తీసుకునే విధానం, సీసీ కెమెరా అమరిక, బ్రీత్ అనలైజర్ పని తీరు, 100 కు కాల్ చేసే విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బి.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, మధు, సుధ, సుదయ్య, శ్రీనివాస్, ఓలీపాషా, లీలారాణి, రజిత పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీసు విధులపై అవగాహనకై ఓపెన్‌హౌస్

## భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** విద్యార్థులకు పోలీసు విధుల పట్ల అవగాహన కోసమే ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ (ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన దాదాపు 500 మంది, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే స్వయంగా పిల్లలకు, పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్ మెంట్, నూతన చట్టాల గురించి, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి సైబర్ నేరాల గురించి వివరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా భూపాలపల్లి జిల్లా పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాలు, షీ టీమ్స్, ట్రాఫిక్, పోలీస్ విధులు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిస్టమ్, డాగ్ స్క్వాడ్, ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు. వివిధ పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలి

## ఎంపీ డా.కడియం కావ్య

## విజేతలకు మెమెంటోలు అందజేత



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** క్రీడలు జాతీయ సమైక్యత భావాన్ని పెంచుతాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం, కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాటశాలలో నిర్వహించిన జిల్లా స్పోర్ట్స్ మీట్-2024 ముగింపు వేడుకలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలను చేపడుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేకత చొరవత స్టేషన్ ఘనపూర్ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను త్వరలో నిర్మించుకోబోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధతో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని, క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి ని పెంపొందించుకోవాలని ఎంపీ డా. కడియం కావ్య విద్యార్థులకు సూచించారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపునకు నాంది అవుతుందని సూచించారు. అనంతరం క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్ లను విధ్యర్దులకు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, ఆర్ సీఓ రాజ్ కుమార్, మనోహర్ రెడ్డి, ఇతర కళాశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగతపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో మంగళవారం మానసిక దివ్యాంగతపై అవగాహన సదస్సు, పిల్లలు తయారు చేసిన మట్టి దీపాల స్టాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి విచ్చేసిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల పట్ల అవగాహన ప్రతి ఒక్కరికీ ఉండాలన్నారు. వయస్సుకు తగ్గట్లు పిల్లల్లో రావాల్సిన మానసిక పరమైన ఎదుగుదల లేకపోవడం, జీవితకాల నాడీ సంబంధిత రుగ్మతగా (న్యూరోలాజికల్ డిజార్డర్) గా దీనిని భావిస్తారని చెప్పారు. యువత ప్రతి ఒక్కరికి ఈ దివ్యాంగత పట్ల అవగాహన ఉండాలన్నారు. అప్పుడే భవిష్యత్తులో ఇలాంటి పిల్లలు జన్మించకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. మరొక గౌరవ అతిథి డాక్టర్. అనితా రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని అన్నారు. దివ్యాంగులు చేసిన ఈ మట్టి దీపాలు ఎంతో అందంగా, వారిలోని ప్రతిభను చాటుతున్నాయని తెలిపారు. వాటిని ప్రతి ఒక్కరూ కొని వారికి సహకరించాలని కోరారు. కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు కాకతీయ విశ్వవిద్యాలయం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి విభాగాల ప్రొఫెసర్స్, మల్లికాంబ సంస్థ నిర్వాహకులు బండ రామలీల, ప్రొఫెసర్ పద్మ, కోడం కళ్యాణ్, శివరాం, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# పోలీసుల మెగా రక్తదాన శిబిరం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఈస్ట్ జోన్ డీసీపీ పి.రవీందర్ ప్రారంభించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల త్యాగాలు జాతి ఉన్నంత వరకు గుర్తిండిపోతాయని ఈస్ట్ జోన్ డీసీపీ పి.రవీందర్ అన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా ప్రతి పోలీసు పని చేయడమే అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఏసీపీ కిషోర్ కుమార్ పేర్కొ న్నారు. ఎదుటివారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసామని, రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పరకాల రక్తదాన శిబిరంలో 106 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీ వారు సేకరించారు. ఈ కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతి కుమార్, ఎస్సై రమేష్, ఆత్మకూరు సీఐ సంతోష్, ఎస్సై పరమేష్, దామెర ఎస్సై అశోక్, శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్, పరకాల సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన సీపీఐని విస్తరించాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం మంద సుమన్ అధ్యక్షతన జరిగిన ది.సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించుటకు సీపీఐ కార్యకర్తలను, నాయకులను అనేక కుట్ర కేసులు బనాయించినా కూడా జైల్లో పెట్టి చిత్రహింసలు పెట్టిన కూడా స్వాతంత్రం సిద్ధించే వరకు ప్రజలను చైతన్యం చేస్తూ విశ్రమిశ్రమించని పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. అంతరాలు లేకుండా పేదవాడు ధనికుడు తేడా లేకుండా అందరూ సమానంగా బతకాలని సమాజంలో చూడాలన్నారు. సమ సమాజ స్థాపన కోసం నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తూ అనేక సమస్యలను పరిష్కారం చేసినా, దేశంలో భూస్వాముల చేతుల్లో ఉన్న లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచాలని, భూ పోరాటాలు చేసినా చరిత్ర మరువలేనిదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో నైజాం పాలనను గద్దె దించి భూస్వాముల చేతిలో ఉన్న లక్షలాది ఎకరాలను పేదలకు పంచింది సీపీఐ అని కొనియాడారు. ప్రపంచ చరిత్ర గల తెలంగాణ రైతంగ సాయుధ పోరాట చరిత్రను నేటి తరానికి అందించడం కోసం పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన హామీలైన కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ.. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ... ములుగు గిరిజన యునివర్సిటీ... వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి... భారీ పరిశ్రమ ఏర్పాటుకు హామీ ఇచ్చి కేంద్రం తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజల గమనించాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి మాట్లాడుతూ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సీపీఐని అందరూ ఆదరించాలన్నారు. డిసెంబర్ 10 నుంచి 26వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన నగరంలో వాడవాడల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్టీని విస్తరించడానకి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని వారు కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యక సభ్యులు కర్రె లక్ష్మణ్, మండల కార్యదర్శి మునగాల భిక్షపతి, మాలోతు శంకర్ నాయక్, రసమల దీన, కొట్టేపాక రవి, బొట్టు భిక్షపతి, మునగాల ఐలయ్య, పూర్ణచందర్, స్వరూప, లక్ష్మి పద్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బుగులోని జాతర వేలం పాట

## రూ.3 లక్షలకు పైగా ఆదాయం



**వరంగల్ వాయిస్ రేగొండ:** బుగులోని జాతర వేలం పాటలు ఖరారు మొత్తం రూ.3,54,500 వచ్చినట్లు జాతర ఈవో బిళ్ల శ్రీనివాస్, జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం తిరుమలగిరి గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ యం.కవిత ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. దీంతో లడ్డు, పులిహోర గత ఏడాది రూ.1,95000 లు రాగా ఈ యేడాది రూ.2,0,3000లు హెచ్చు వచ్చిందని, అలాగే కొబ్బరి కాయలు గత సంవత్సరం రూ.1,45,000 లు రాగా ఈ సంవత్సరం రూ.1,47,000 లు వచ్చినట్లు తెలిపారు. పుట్నాలు, పాలాలు గత సంవత్సరం రూ.4000 రాగా ఈ యేడాది రూ.4500లు హెచ్చు వచ్చిందని అన్నారు. ఈ టెండర్ల మొత్తం రూ.3,54,500 లు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,నాయకులు గంగుల రమణారెడ్డి, పల్నాటి శ్రీను, జాతర డైరెక్టర్లు సుంకు జితేందర్, పూజారి కురుమాచలం వెంకటేశ్వర్లు, కారాట్లపల్లి రాజేందర్, చింతల భిక్షపతి, కడవెన భాస్కర్, మునిగల పాపారావు, జాతర సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ అంజయ్య భవన్ కార్మిక శాఖ కార్యాలయంలో కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఐఏఎస్, అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్ ను టీబీఎన్ఆర్కేఎస్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దరిపెల్లి చంద్రం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బస్కే దశరథంలు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని సమస్యల పరిష్కారం కొరకు కార్మిక శాఖ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య, జిల్లా అధ్యక్షులు ఎండీ సాదిక్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మగాళ్ల కృష్ణ, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లెందుల భిక్షపతి, జిల్లా కార్యదర్శి కుంటి భీమయ్య, దానియేలు, రాములు, జాగిల్లపురం రమేష్, కాగితాల రాములు, చాట్ల మైసయ్య పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై అవగాహన

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




**వరంగల్ వాయిస్, ములుగు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణను పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సామాజిక, ఆర్థిక, సర్వే నిర్వహణలో జిల్లా స్థాయి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాల వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. నిర్వహణకు పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్ వైజర్ ను నియమించడం జరిగిందన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించనున్నట్లు తెలిపారు. ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు తూచా తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో సూపర్ వైజర్స్ పది శాతం కచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే మొదలవుతుందని, మండలాల వారీగా ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నమోదులో జిల్లా కోడ్, మండల కోడ్, ఎన్యూమరేషన్ నంబర్స్ కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లును ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రేపు బీసీ సమస్యలపై నిరసన దీక్ష

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల జనగణనపై స్పష్టత కోరుతూ, బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేస్తున్న ఈడబ్ల్యూఎస్ రద్దు, జీఓ 29 రద్దు కోరుతూ రేపు (బుధవారం) హనుమకొండ జిల్లా కేంద్రం జయశంకర్ పార్కు, ధర్నా చౌక్ వద్ద ఒక్క రోజు నిరసన దీక్షకు బహుజన సంఘాలు, కుల సంఘాలు, అగ్రవర్ణ పేదలు, ప్రగతిశీల వాదులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ పూలే యువజన సంఘాల కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు బీసీ కమిషన్ చేపడుతున్న సమగ్ర కుల జన గణన, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బహిరంగ విచారణను స్వాగతిస్తూనే, సరైన విధివిధానాలు ప్రకటించి బహిరంగ విచారణ చేపట్టాలని బీసీ సమాజం డిమాండ్ చేస్తుందని, సమగ్ర కుల జనగణనపై స్పష్టమైన విధివిధానాలతో బహిరంగ విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేసే జీఓ నెం.29 తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలని, దేశ వ్యాప్తంగా బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

నవంబర్ 2న బీసీ కమిషన్ పర్యటన

# బీసీ కులగణనపై అభిప్రాయాలు తెలపండి

## వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నవంబర్ 2న హనుమకొండ కలెక్టరేట్ భవనంలో జరిగే బీసీ కమిషన్ పర్యటనను వరంగల్ ఉమ్మడి జిల్లాలోని బీసీలంతా పాల్గొని తమ అభిప్రాయాలు కమిషన్ కు తెలపాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో బీసీల విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక స్థితిగతులను రాజకీయ పార్టీలకతీతంగా వివిధ బీసీ కులాలు, బీసీ సంఘాలు బీసీ డిమాండ్లను వినతి పత్రాల ద్వారా కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ కమిషన్ చేసే పర్యటన అత్యంత కీలకమైనందున ఈ పర్యటనలో బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్థులు, బీసీ విద్యార్థులు, బీసీ యువత, బీసీ మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ పర్యటనను విజయవంతం చేయాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చేయాలి




**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు మండలాల్లో జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి ఏఐటీయూసీ బాలసముద్రం కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి అధ్యకతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్, అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిన చరిత్ర ఘనమైనది అని అన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు రామ రాజేష్ ఖన్నా, బత్తిని సదానందం గౌడ్, ధర్మల రామ్మూర్తి, గుంటి రాజేందర్, ఆర్.పూర్ణచందర్, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, లంక దాసరి అశోక్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 4న మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** హసన్ పర్తి మండల కేంద్రంలోని కేఎల్ఎన్ గార్డెన్ లో నవంబర్ 4న జరుగు మాదిగ మాదిగ ఉపకులాల సదస్సును విజయవంతం చేయాలని ఆయా కులాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి వల్లందాస్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. పార్టీలకు, సంఘాలకు అతీతంగా సదస్సుకు మాదిగ జాతి బిడ్డలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి మాదిగ జేఏసీ నాయకులు మిద్దెపాక రవీందర్, జన్ను నరసయ్య, జన్ను రాములు, కంజర్ల మహేష్, జక్కి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ శుభాకాంక్షలు





గడ్డం కేశవమూర్తి

# మనసంతా సేవే.. కుసుమ సత్యనారాయణ

- **వృత్తిని దైవంగా భావించే వ్యక్తి**
- **ప్రజా సమస్యల పరిష్కారంలో దిట్ట**
- **చెరగని చిరునవ్వు ఆయన సొంతం**
- **అందరి వాడిగా గుర్తింపు**

**మాటలో మాధుర్యం.. పలకరింపులో ఆప్యాయత ఆయన సొంతం. ప్రజా సమస్యల పరిష్కారంలో ఓర్పు, నేర్పులను ప్రదర్శిస్తారు. ఉద్యోగ బాధ్యతల విషయంలో నిదానంగా ముందుకు సాగే ఆయనే హనుమకొండ జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) కుసుమ సత్యనారాయణ. ఏ స్థాయిలో ఉన్నా పనికి మొదటి ప్రాధాన్యత నిస్తూ, తన లక్ష్యాన్ని సూటిగా నిర్ధారించుకుని దాని సాధనకు పథకం ప్రకారం వ్యవహరించడంలో ఆయనకు ఆయనే సాటి.**

ఉన్నత చదువులు చదివి మనసంతా సేవాభావాన్ని అలవర్చుకున్న ఆయన వృత్తిపరంగా పటిష్టమైన చర్యలు తీసుకుంటూ, సిబ్బందిని కార్యోణ్ముఖులను చేయడంలో సఫలీకృతులయ్యారు. జీవితంలోనైనా కెరీర్ లోనైనా పైకి ఎదగడానికి పట్టుదల, శ్రమించే గుణం సానుకూల దృక్పథం వంటి లక్షణాలు ఎన్నో కావాలి. వాటితో పాటు పరిస్థితులను మనకు అనుకూలంగా మలుచుకోగల నేర్పు ఉండాలి. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కుసుమ సత్యనారాయణ మాత్రం ప్రజా సమస్యలను ఎంతో నేర్పుగా పరిష్కరిస్తూ విధినిర్వహణలో ఘనాపాటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. రెవిన్యూ శాఖ పరంగా ఆయనదిమాటల్లో చెప్పే స్వభావం కాదు.. చేసి చూపించే నైజం. భిన్న వ్యక్తిత్వాల రూపం కలిగిన సత్యనారాయణ సౌమ్యంగా కనిపిస్తారు. చక్కని ప్లానింగ్, దానిని అంతకంటే చక్కగా అమలు చేసే నైపుణ్యం, చెరగని చిరునవ్వుతో పనులు చక్కబెట్టుకునే ఆయన పనితీరును అందరూ హర్షిస్తారు.

## కుటుంబ నేపథ్యం..

వరంగల్ మహానగరం లేబర్ కాలనీలో 1963 అక్టోబర్ 12న కుసుమ రాధమ్మ, పుల్లయ్య దంపతులకు సత్యనారాయణ జన్మించారు. వీరి పూర్వీకులది శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామం. సత్యనారాయణకు ఇద్దరు అక్కలు, ఒక చెల్లె ఉన్నారు. అజం జాహి మిల్లులో వర్కర్ గా పని చేసేందుకు వీరి తండ్రి పుల్లయ్య లేబర్ కాలనీకి వచ్చి స్థిరపడ్డారు. ఎల్బీనగర్ కు చెందిన సరస్వతిని సత్యనారాయణ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. పెద్ద కూతురు డాక్టర్ నిఖిల ఎండీ (పాథలాజీ) పూర్తి చేసి ప్రముఖ చెస్ట్ ఫిజీషియన్ గోసికొండ హరీష్ ను పెళ్లి చేసుకున్నారు. చిన్న కుమార్తె వెన్నెల ఎంటెక్ అభ్యసించి ఎంఎస్ పూర్తిచేసి అమెరికాలో ఉంటున్న మెరుగు చరణ్ తేజ్ ను వివాహమాడారు. కుమారుడు వంశీకృష్ణ ఆస్ట్రేలియాలో ఎంఎస్ పూర్తి చేసి అక్కడే ఉద్యోగం చేస్తున్నారు.

## విద్యాభ్యాసం..

కుసుమ సత్యనారాయణ చదువు అంతా కాకతీయుల గడ్డ ఓరుగల్లులో కొనసాగింది. ఆయన ప్రాథమిక విద్య వాణి నికేతన్ హైస్కూల్ లో, ఎస్సెస్సీతో పాటు ఇంటర్మీడియట్ ఏవీవీ కళాశాలలో పూర్తి చేశారు. వరంగల్ ఎల్ బీ కళాశాలలో డిగ్రీ, కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ, ఎల్ఎల్ బీ చదివారు. తల్లిదండ్రుల ఆశీస్సులు, తోబుట్టువుల ప్రోత్సాహంతో ఆయన మొదటి నుంచి చదువులో రాణించారు. మొత్తం కుటుంబంలో ఏకైక కుమారుడు సత్యనారాయణ కావడం వల్ల ఆయనపై అందరూ ప్రేమానురాగాలు చూపారు.

## ఉద్యోగ ప్రస్థానం..

ఉన్నత విద్యావంతుడు కుసుమ సత్యనారాయణ 1986లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా టైపిస్టుగా ఎంపికయ్యారు. 1987 మే 5న డీఎస్సీ ద్వారా టైపిస్టుగా నియామకమై తొలుత గూడూరు మండలంలో పనిచేశారు. 1990 మార్చి మాసంలో అప్పర్ డివిజన్ రెవిన్యూ ఇన్ స్పెక్టర్ గా ప్రమోషన్ పొంది రేగొండ మండలంలో 1992 వరకు విధులు నిర్వర్తించారు. అనంతరం రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గా రాయపర్తి మండలంలో సేవలందించారు. 2007లో ములుగు మండలంలో పనిచేస్తున్న సమయంలో డిప్యూటీ తహసీల్దారుగా పదోన్నతి లభించింది. కొంతకాలం తాడ్వాయి మండలంలో డీటీగా పనిచేశారు. 2009 నుంచి 2015 వరకు హనుమకొండ మండల డిప్యూటీ తహసీల్దార్ గా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించారు. 2016 ఫిబ్రవరిలో పదోన్నతిపై పర్వతగిరి మండల తహసీల్దారుగా నియామకమయ్యారు. 2016 నుంచి 2018 వరకు సంగెం తహసీల్దారుగా, 2019 నుంచి 2023 ఆగస్టు 3 వరకు గీసుకొండ, చింతకాని (ఖమ్మం జిల్లా) , రాయపర్తి మండల తహసీల్దారుగా విధులు నిర్వహించారు. 2023 ఆగస్టు 4 నుంచి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సర్వేజనా సుఖినోభవంతు సూక్తిని నమ్మే సత్యనారాయణ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్నారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘంతో పాటు, ట్రేసా అసోసియేట్ ప్రెసిడెంట్ గా సేవలందిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల నేతగా అణగారిన వర్గాలకు చేయూతనందిస్తున్నారు.

## అవార్డులు..

ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ శాఖలో అందరి వాడిగా పేరు గడించిన కుసుమ సత్యనారాయణ విశిష్ట సేవలకు గుర్తింపుగా అనేక అవార్డులు లభించాయి. సంగెం, గీసుకొండ, రాయపర్తి తహసీల్దారుగా అనేకసార్లు జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అలాగే రెండుసార్లు ఉత్తమ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్యల నుంచి అవార్డులను స్వీకరించారు. 15 సంవత్సరాల పాటు హనుమకొండ మండలంలో సేవలందించి అందరి చేత ప్రశంసలు పొందారు. అలాగే సంగెం, గీసుకొండ, మండల తహసీల్దారుగా పనిచేసి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు కోసం భూమిని సేకరించి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలచే శభాష్ అనిపించుకున్నారు.

## యువతపైనే దేశ ప్రగతి..

**- అడ్మినిస్ట్రేటివ్ అధికారి కుసుమ సత్యనారాయణ**



నేటి యువతపైనే దేశ ప్రగతి ఆధారపడి ఉన్నదని, యువత సన్మార్గంలో నడుస్తూ.. నీతి, నిజాయితీలతో కష్టించి పని చేయాలంటారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పథకాలను, ప్రైవేట్ సంస్థల సేవలను వినియోగించుకోవాలంటారాయన. ముఖ్యంగా అణగారిన వర్గాలు చైతన్యవంతులు కావాలంటారు. అప్పుడే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోగలరు. దీనికి విద్య ఒక్కటే సరైన మార్గం. కనుక ప్రతి ఒక్కరూ విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలంటారు.











8

WARANGALVOICE

www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

మంగళవారం, అక్టోబర్ 29, 2024

# దొంగగా మార్చిన బెట్టింగ్ యాప్ లు

- పోలీసుల అదుపులో నింధితుడు
- రూ.28.50లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిశోర్ ఝా




**వరంగల్ వాయిస్, క్రైం :** బెట్టింగ్ యాప్‌ల కారణంగా నష్టపోయి చివరికి చోరీలకు పాల్పడతున్న దొంగను సీసీఎస్, కేయూసీ పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అరెస్టు చేశారు. నింధితుడి నుంచి రూ.28.50 లక్షల విలువ కలిగిన 334 గ్రాముల బంగారు, 1.640 కిలోల వెండి ఆభరణాలు, రూ.13వేల నగదు, ఒక ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్ తోపాటు చోరీలకు ఉపయోగించే సాధనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు. వరంగల్ జిల్లా రాయపర్తికి చెందిన కొండపల్లి ధర్మరాజు ప్రస్తుతం హనుమకొండ జిల్లా సుబేదారిలోని పోస్టల్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. డిగ్రీ పూర్తి చేసిన ధర్మరాజు కొంతకాలం రాయపర్తి మండల కేంద్రంలో బిర్యానీ సెంటర్ నిర్వహించి నష్టపోవడంతో హనుమకొండ పోస్టల్ కాలనీకి తన మకాం మార్చాడు. నష్టపోయిన డబ్బును తిరిగి పొందేందుకుగాను వివిధ మార్గాల్లో వ్యక్తిగత రుణాలు తీసుకొని ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడటం ప్రారంభించారు. దీంతో ధర్మరాజు మరింత నష్టపోయి, తీసుకున్న రుణాలకు వాయిదాలు చెల్లించలేక పూర్తిగా అప్పులపాలయ్యాడు. అయితే అప్పులు తీర్చడంతో పాటు సులభంగా డబ్బు సంపాదించాలనుకొని దొంగతనాల మర్గాన్ని ఎంచుకొన్నట్లు సీపీ వెల్లడించారు. ఇందుకోసం చోరీలు చేసేందుకు సాధనాలను సమకూర్చుకోవడంతో పాటు, పగటి పూట తన ద్విచక్ర వాహనంపై తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడేవాడు. ఇదే రీతిలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 17 చోరీలకు పాల్పడగా ఇందులో కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎనిమిది, హనుమకొండ, హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చొప్పున, అలాగే సుబేదారి, సంగెం, ఘన్‌పూర్, పాలకుర్తి, దేవరుప్పుల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దర్యాప్తులో భాగంగా పోలీసులు తమ వద్ద ఉన్న అధునిక టెక్నాలజీని వినియోగించుకొని నిందితుడుని గుర్తించడంతో పాటు అతనిపై నిఘా పెట్టారు. ధర్మరాజు తాను చోరీ చేసిన సోత్తును అమ్మేందుకు వాహనంపై కేయూసీ వైపు వస్తునట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో సీసీఎస్, కేయూసీ పోలీసులు సంయుక్తంగా ధర్మరాజును అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో దొంగతనాలకు పాల్పడినట్లు నేరాన్ని అంగీకరించగా, నిందితుడి నుంచి పోలీసులు చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నారు. దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా, అదనపు డీసీపీ రవి, క్రైమ్ ఏసీపీ భోజ రాజు, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్‌స్పెక్టర్లు బాలాజీ వరప్రసాద్, రఘు, శివకుమార్, కేయూసీ ఇన్స్‌స్పెక్టర్ రవి కుమార్, ఎఎఓ సల్మాన్ పాషా, సీసీఎస్ ఎఎస్ఐ శివకుమార్ హెడ్‌కానిస్టేబుళ్లు నజీం ఆహ్మద్, జంపయ్య, కానిస్టేబుళ్లు చంద్రశేకర్, మదూకర్, రాములు, వెంకన్న, కేయూసీ, క్రైమ్ టీంలను సీపీ అంబర్ కిశోర్ ఝా అభినందిచినారు.

# కాకతీయ డిగ్రీ కళాశాలలో మాస్ కాపీయింగ్..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఓపెన్ డిగ్రీ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ పాల్పడుతున్నట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అయితే పరీక్షల నిర్వాహకులతో కొందరు విద్యార్థులు కుమ్మక్కై మాస్ కాపీయింగ్ కు దిగినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే సిట్టింగ్స్ స్క్వాడ్, ఉపాధ్యాయులు తమ పేరు బయటికి తెలువకుండా ఎలాంటి ఐడీ కార్డులు లేకుండానే పరీక్షా కేంద్రంలోకి చొరబడి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమకు అనుకూలంగా వ్యవహరించే వ్యక్తులతో పరీక్షా కేంద్రంలోకి పుస్తకాలను పంపించి కాపీ చెపిస్తున్నారని తెలిసింది. వారితోపాటు మరి కొందరు విద్యార్థులు కాపీ కొడుతున్నా వారికి సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. యూనివర్సిటీ అధికారులు ఈ సెంటర్ ను సందర్శించి మాస్ కాపీయింగ్ ను కంట్రోల్ చెయ్యాలని కోరుతున్నారు.

# గాంధీ విగ్రహం ఏర్పాటు హర్షణీయం



**వరంగల్ వాయిస్, జనగామ :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గాంధీ ఘాటు వద్ద భారీ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జనగామ జిల్లా అధ్యక్షుడు కన్న పరశురాములు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ గాంధీ బోధనలకు అనుగుణంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వ్యవస్థాపక చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తు చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, మానవాళికి సంభందించిన ప్రతి సమస్యకూ గాంధీ రచనలలో మనకు పరిష్కారం లభించగలదు. ఇంకా ఈ కార్యమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు శ్రీరాం శ్రీనివాస్, రేణుకుంట క్రిష్ణ, గాదె నర్సింహులు, కాముని శ్రీనివాస్ బాబు, రంగు దశరథ్ పాల్గొన్నారు.



# వాగ్దేవిలో స్వేచ్ఛ జీఎల్‌యూజీ ప్రారంభం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ లోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో స్వచ్ఛ గ్నూ/లైనక్స్ యూజర్స్ గ్రూప్ (జీఎల్‌యూజీ)ని ప్రారంభించారు. తెలుగు పదం "స్వేచ్ఛ", సాంకేతికతలో ఓపెన్ యాక్సెస్, పారదర్శకత, సహకారాన్ని ప్రోత్సహించడానికి అంకితమైన సంస్థ. ఉచిత సాఫ్ట్‌వేర్ కోసం వాదించడం ద్వారా, వినియోగదారులు వారి డేటాపై మరింత నియంత్రణను కలిగి ఉండటానికి, యాజమాన్య సాఫ్ట్‌వేర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి స్వేచ్ఛ అధికారం ఇస్తుంది. స్వేచ్ఛా జీఎల్ యూజీ ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను బోధించడానికి, విద్యార్థులకు, డెవలపర్‌లకు ఎఫ్ఓఎస్ఎస్ సాధనాలను పరిచయం చేయడానికి వర్క్‌షాప్‌లు, హ్యాకథాన్‌లు, కమ్యూనిటీ ఈవెంట్‌లను నిర్వహిస్తోంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్, విద్యార్థులు వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించడానికి రియల్ టైమ్ ప్రాజెక్ట్‌లు, హ్యాకథాన్‌లో పాల్గొనడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. స్వేచా జీఎల్ యూజీ కోఆర్డినేటర్, అసోసియేట్ డీన్ అయిన డాక్టర్ రాజు చింతకింది, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భవిష్యత్తులో హ్యాకథాన్‌లు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాల కోసం ప్రణాళికలను వివరించారు. ప్రారంభోత్సవంలో విద్యార్థులు, అధ్యాపకులు, నిర్వాహకులు పాల్గొన్నారు. విద్యార్థి సమన్వయకర్తలు ఎం.లోకేష్, ఎం.నందిని, ఎం.సెరీజ, ఆర్.వసంత, ఇ.వెంకటేష్, ఆర్.త్రిష, ఎస్.సాత్విక, జి.కార్తికేయ, ఆర్.విషా, ఆర్.అరుణ్, ఎండి.సమీర్, ఇ.వెణికటేశి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఆర్.తీర్షా రాణి ప్రధాన పాత్ర పోషించారు.

# 6 నుంచి సమగ్ర కుటుంబ సర్వే

- కలెక్టర్లు అవసరమైన ఏర్పాట్లు చేయాలి
- షెడ్యూల్ పై విస్తృత ప్రచారం నిర్వహించాలి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి వివరించారు. అనంతరం మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని తెలిపారు.ఈ సర్వేలో ప్రజల వివరాలను సేకరిస్తామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ ఎస్టీ, బిసి ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సర్వే లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్రణాళిక తయారు కావాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సీఆర్పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనఖీ చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం విరివిగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. రోజువారి సర్వే పూర్తి చేసిన జిల్లాల వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి సర్వేని పక్కాగా చేపట్టాలన్నారు. సర్వేకి వెళ్లే ఎన్యుమారేటర్ కి ఒక ఐడి కార్డు జారీ చేస్తామన్నారు. బుధవారం మండల స్థాయిలో ఎన్యుమారేటర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిర్దేశించే తుది ఫార్మాట్ కి అనుగుణంగా సర్వే లో వివరాలను సేకరించాలన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com